క్లుప్తంగా

నేడు సమస్యల పరిష్కార వేదిక

కంచికచర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బీఎం విజయలక్ష్మి ఆదివారం తెలిపారు. ఆయా సమస్యలపై ప్రజలు అర్జీలు అందజేయవచ్చన్నారు. ఆయా అర్జీలను ప్రాధాన్యక్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

26న ఆలయ భూముల కౌలు వేలం

జగ్గయ్యపేట/వత్సవాయి: ముక్త్యేశ్వరపురంలో వేంచేసియున్న శ్రీకోటిలింగ హరిహర మహాక్షేత్రంలోని ఉపాలయాల్లో ఒకటైన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి వారి దేవస్థానానికి భీమవరంలో ఉన్న 11.63 ఎకరాల వ్యవసాయ భూమికి ఈనెల 26వ తేదీ కౌలువేలం నిర్వహించనున్నట్లు ఈవో సీహెచ్ హరిదుర్గానాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమవరంలోని శ్రీరాజగోపాలస్వామి ఆలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనేవారు ముందుగా రూ.10వేలను డిపాజిట్ కింద చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని ఈవో కోరారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

పెనుగంచిప్రోలు:గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీతిరుపతమ్మవారి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి ఆదివారం తెలంగాణ రాష్ట్రం కొడవటంచ గ్రామానికి చెందిన వెంగల శ్రీనివాస్, మమత దంపతులు రూ.10,016, హైదరాబాద్‌లోని మూసాపేట ప్రాంతానికి చెందిన గట్టు భూమిక నైనశ్రీ రూ.5,000 విరాళంగా అందజేశారు. ఈ మేరకు నగదును ఆలయ డైరెక్టర బెజవాడ శ్రీనివాస్ చేతుల మీదుగా ఆలయ సిబ్బందికి అందజేశారు. అలాగే అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు, దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు.

శంభులింగేశ్వరుడికి లక్ష బిల్వార్చన



నందిగామరూరల్:మండలంలోని గోళ్లమూడిలో వేంచేసియున్న గంగా పార్వతీ సమేత శంభులింగేశ్వర స్వామివారి ఆలయ 18వ వార్షిక మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.లో స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష బిల్వార్చన, అష్టోత్తర సహస్రనామ పూజలను వేద మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. ఈసందర్భంగా ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ చైర్మన్ చావా అర్జునరావు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నందిగామరూరల్: చందాపురం గ్రామంలోని 132/33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏడీఈ స్టాలిన్‌కుమార్ ఆదివారం తెలిపారు. నందిగామ, చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు మండలాల పరిధిలో సోమవారం ఉదయం ఆరు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని వివరించారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



విజయవాడకల్చరల్: అయాచితుల కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ ఐదో వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, జీవీఆర్ ఘంటసాల కళాశాలలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందులో భాగంగా నాట్యాచారిణి నవ్యశ్రీ బృందంలోని చిన్నారులు కూచిపూడి సంప్రదాయంలో పలు అంశాలను మనోహరంగా ప్రదర్శించారు. రాజా గురుభవానీ బృందం ఇంద్రకీలాద్రి మీద కొలువైవున్న లోకమాత కనకదుర్గమ్మపై భక్తిగీతాలను ఆలపించారు. విజయవాడ సాంస్కృతిక సమితి వారు ఎరమింగిన చేప, సాగర్ ఆర్ట్స్ వారు కాలజ్ఞానం నాటికలను ప్రదర్శించారు. అయాచితుల కల్చరల్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు అయాచితుల రామకృష్ణ మాట్లాడుతూ సంస్థ సాంస్కృతి కళారూపాల ప్రదర్శనకు పెద్దపీట వేస్తోందని తెలిపారు. నాటక రచయిత దర్శకుడు కత్తి శ్యాంప్రసాద్, రంగస్థల నటుడు పట్నాయక్, వివిధ రంగాలకు చెందిన నీలం దుర్గారావు, జీ బాలగంగాధర తిలక్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

పెనుగంచిప్రోలు:గ్రామంలో వేంచేసియున్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవు దినం కావడంతోపాటు పలు శుభకార్యాలు ఉండటంతో అమ్మవారి దర్శనానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ క్యూలైన్లు, పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వేకువజాము నుంచే భక్తులు పాలుపొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి రథోత్సవ కార్యక్రమాన్ని భక్తులు తిలకించారు. భక్తులు మధ్యాహ్న సమయంతో మునేరు అవతల మామిడి తోటల్లో సేద తీరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామంలో వాహనాల రద్దీ కొనసాగింది.



లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



బోనాలతో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



క్యూలైన్‌లో భక్తుల రద్దీ



అమ్మవారి ఆలయం లోపల బేడా మండపం వద్ద భక్తుల సందడి

హెచ్‌ఎంలకు విధులపై అవగాహన

నందిగామరూరల్: పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు తాము నిర్వర్తించాల్సిన విధులపై పూర్తిస్తాయిలో అవగాహన కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకుడు రాంబాబు నాయక్ సూచించారు. స్థానిక తేజా డీవీఆర్ కళాశాలలో జిల్లా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారుల సరసభ్య సమావేశం, ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. తొలుత బదిలీ, పదోన్నతిపై జిల్లాకు వచ్చిన ప్రధానోపాధ్యాయులను అభినందించారు. ఈసందర్భంగా రాంబాబు నాయక్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వ నూతన విధానాలపై అవగాహన కలిగి ఉండటంతోపాటు సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం అకడమిక్ క్యాలెండర్, లీప్ యాప్ వినియోగం, హిట్ కార్యక్రమం, నో బ్యాగ్ డే, ఎసెస్‌మెంట్ బుక్ తదితర అంశాలపై



మాట్లాడుతున్న రాంబాబునాయక్

ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవోలు పద్మ, కెనడీ, శ్యాంబాబు, సీనియర్ ప్రధానోపాధ్యాయుడు ఆళ్ల రాంబాబు, సంఘ నాయకులు కేశవరావు, ప్రసాద్, వెంకట్‌నారాయణ, సుధాకర్, నోముల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

యువతను సన్మార్గంలో నడిపించేదే భగవద్గీత

త్రిదండి భక్తి సుందర్ మంగళ్ మహరాజ్

భవానీపురం(విజయవాడపశ్చిమ):యువతను క్రమశిక్షణతో కూడిన సన్మార్గంలో నడిపించేది భగవద్గీత అని మంగళగిరి శ్రీచైతన్య మహాప్రభు పాదపీఠ మందిరం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ త్రిదండి భక్తి సుందర్ మంగళ్ మహరాజ్ స్వామీజీ తెలిపారు. భవానీపురానికి చెందిన శ్రీగోవిందనామ ప్రచార సేవా సంఘం ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డ్ కాలనీలోని వీఎంసీ కల్యాణమండపంలో నిర్వహించిన శ్రీభగవద్గీత ప్రగతి పథం 8వ వార్షికోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భగవద్గీత శ్లోక పఠనం పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసానికి భగవద్గీత ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విజయావకాశాలను చూపించే దర్శిని భగవద్గీత అని పేర్కొన్నారు. భగవద్గీతను చదివే చిన్నారులు చురుకుదనం, మంచి నడవడిక కలిగి ఉంటారని తెలిపారు. చిన్నారులతో భగవద్గీతలోని శ్లోకాలను పఠింపచేస్తూ వారిలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించటం శుభపరిణామమని తెలిపారు. శ్రీగోవిందనామ ప్రచార సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సునీతా మధుసూదన్ దంపతులు నిర్వహించిన కార్యక్రమంలో



అనుగ్రహభాషణ చేస్తున్న త్రిదండి భక్తి సుందర్ మంగళ్ మహరాజ్ స్వామి



సంప్రదాయ దుస్తుల్లో భగవద్గీత శ్లోకాల పఠనం చేస్తున్న విద్యార్థులు

భారత్ వికాస్ పరిషత్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ జగదీష్, వ్యాపారవేత్త నంబూరు జనార్దన్, మాధవి దంపతులు, మాజేటి సూర్య వేణుగోపాల్ శ్రేష్ఠి, మంగళగిరి ఫణిధర్ సుజాత, లక్ష్మీప్రసన్న, రమేష్, జగదీష్, మోహన్, సునీత, భగవాన్ పాల్గొన్నారు.

బాలయేసు పుణ్యక్షేత్రం ఆధ్వర్యంలో ప్రదర్శన

భవానీపురం(విజయవాడపశ్చిమ):సర్వ మానవాళి పాప ప్రక్షాళన కోసం దేవాదిదేవుడు యేసు శిలువపై మరణిస్తూ తన రక్తాన్ని ధారపోశారని అద్భుత బాల యేసు పుణ్యక్షేత్రం విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ మెరుగుమాల చిన్నప్ప తెలిపారు. పవిత్ర క్రీస్తు శరీర రక్త పండుగ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఫాదర్ చిన్నప్ప ఆధ్వర్యంలో ఆదివారం జోజినగర్ బాల యేసు చర్చి నుంచి ఊరేగింపు నిర్వహించారు. చర్చి సెంటర్ నుంచి దివ్య సత్ప్రసాదం, శిలువ, క్యాండిల్స్‌తో ఊరేగింపుగా బయలుదేరి బైపాస్ రోడ్ మీదుగా జోజినగర్ పురవీధులగుండా దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఏసు శిక్షింపబడుతూ శిలువనెక్కిన సమయంలో చిందించిన అమూల్యమైన రక్తం నిష్కలంకమైనదని కొనియాడారు. యేసయ్య రక్తం మానవుల పాపాలను కడిగివేస్తుందని తెలిపారు. శిలువపై ఉన్న ఆయన శరీరం నుంచి నేలపై చిందిన ప్రతి రక్తపు బొట్టు ప్రజల ఘోర పాపాల నుంచి విముక్తి కలిగిస్తుందని పేర్కొన్నారు. ఊరేగింపు కార్యక్రమంలో విచారణ సహాయ గురువులు నీలం లూర్దు రాజు, కౌన్సిల్ మెంబర్స్, విన్సెంట్ పాల్ సొసైటీ సభ్యులు, ఉపదే



ఊరేగింపులో దివ్య సత్ప్రసాదంతో ఫాదర్ చిన్నప్ప



ఊరేగింపులో పాల్గొన్న సంఘస్తులు

శస్తులు, సంఘస్తులు, యువతీ యువకులు పాల్గొన్నారు.

సాహితీ విలువలను చాటిన సంగీత రూపకం

విజయవాడ కల్చరల్: శ్రీసద్గురు సంగీత సభ ఆధ్వర్యాన దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో ఆదివారం నిర్వహించిన విష్ణు సేవా ప్రబంధం గేయ సంగీత, సాహిత్య రూపకం సాహితీ విలువలను చాటింది. తంజావూరును పాలించిన మరాఠీ మహారాజు షహాజీ భోంస్లే రచించిన విష్ణుమాయా ప్రబంధ గేయ సంగీత యక్షగానాన్ని సంగీత విద్వాంసుడు గౌరీనాథ్ పర్యవేక్షణలో నిర్వహించారు. విష్ణుమూర్తి వియోగం భరించలేని లక్ష్మీదేవి తన చెలికత్తెలను వైకుంఠం పంపడం.. అక్కడ శ్రీమహావిష్ణువు సమస్త దేవతలతో కొలువై ఉండటం, విష్ణును చేరుకోలేని చెలికత్తెలు నారద మహాముని సాయం కోరడం.. వారు నిరాకరించడం, చివరకు చెలికత్తెలు శ్రీమహావిష్ణువుకు లక్ష్మీదేవి మానసిక వేదనను తెలియజేయడం ఆయన పల్లకీలో లక్ష్మీదేవి దగ్గరకు వెళ్లడం అంశంగా సంగీత రూపకం సాగింది. గాత్రం లక్ష్మీప్రసన్న, రాజ్యలక్ష్మి అయ్యర్, శ్రీనిధి పాలపర్తి, వైదేహీ పూజ్యం, సాయి శ్రేయ, శ్రీనిధి వాద్య సహకారం అందించారు. వయోలిన్‌పై కోలం సాయి కుమార్, వీణ రాయప్రోలు సుధాకర్, వేణువు శేషం



పల్లకీ సేవా ప్రబంధం కావ్యాన్ని యక్షగాన రూపంలో అందిస్తున్న యువ సంగీత కళాకారులు

రమణ, ఘటంపై డాక్టర్ శ్రీకాంత్, రామానుజపురం సహకరించారు. కార్యక్రమాలను శ్రీ సద్గురు సంగీత సభ అధ్యక్షుడు బీవీఎస్ ప్రకాష్ ప్రారంభించారు. శ్రీసద్గురు సంగీత సభ కార్యదర్శి గౌరీనాథ్ మాట్లాడుతూ యక్షగాన రూపాన్ని నేటి తరానికి అందించాలనే సంకల్పంతో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పల్లకీ సేవా ప్రబంధంలోని సాహిత్య విశేషాలను డాక్టర్ గుమ్మా సాంబశివరావు వివరించారు. వయోలిన్ విద్వాంసుడు అన్నవరపు రామస్వామి శ్రీసద్గురు సంగీత సభ నిర్వాహకుల కృషిని అభినందించారు.

7న ఆత్మగౌరవ జెండా ఆవిష్కరణ



గండేపల్లి(కంచికచర్ల): గ్రామాల్లో జూలై 7వతేదీన మాదిగల ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించనున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మందా పిచ్చయ్య మాదిగ తెలిపారు. మండలంలోని గండేపల్లి సీఎస్ఐ చర్చి ఆవరణలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈసందర్భంగా పిచ్చయ్య మాదిగ మాట్లాడుతూ ప్రతి పల్లెలో జెండాను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ గండేపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడిగా బొక్కా మనోహర్, ఉపాధ్యక్షుడిగా మార్కపూడి రాజసుధీర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శిగా ఐలపోగు పుల్లారావు, కార్యదర్శిగా బొక్కా శ్రీకాంత్, కోశాధికారిగా మార్కపూడి మాణిక్యరావు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సర్పంచి బొక్కా రవికుమార్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మార్కపూడి రామారావు, నాయకులు మార్కపూడి మధుబాబు, బొక్కా దేవనందం, బొక్కా వినయ్‌జయప్రకాష్, మీసాల జయకిరణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన అంగిరేకుల వెంకటరామయ్యకు సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.25వేల నగదు చెక్కును ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆదివారం తన నివాసంలో బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కుమారుడు కోపంతో మందలించాడని తల్లి అదృశ్యమైన ఘటన భవానీపురం స్టేషన్ పరిధిలోని నల్లకుంటలో చోటుచేసుకుంది. గొల్లపూడి నల్లకుంటకు చెందిన జంపన అనవేయ కోల్డ్ స్టోరేజీలో గుమస్తాగా పనిచేస్తాడు. ఈ నెల 19వ తేదీ రాత్రి కూర విషయంలో భార్యతో గొడవ పడ్డాడు. ఆ సమయంలో అతని తల్లి జంపన కవిత మధ్యలో వచ్చింది. దీంతో ఆయన కోపంతో తల్లిని మందలించాడు. అప్పటితో గొడవ సద్దుమణిగింది. మరుసటి రోజు 20వ తేదీ ఉదయం 8 గంటల ప్రాంతంలో నిద్ర లేచి చూడగా అనవేయ తల్లి కనిపించలేదు. చుట్టుపక్కల వాళ్లను, బంధువులను విచారించగా ఆమె ఆచూకీ లభించలేదు. దీనిపై జంపన అనవేయ ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

24న వాహనాల వేలం

తిరువూరు: ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 24న వేలం వేస్తామని తిరువూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నిక్సన్ తెలిపారు. 19 మోటారు వాహనాలను ఉదయం 10.30 గంటలకు తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో వేలం వేస్తామన్నారు. అధిక మొత్తంలో వేలం పాడిన వారికి వాహనం స్వాధీనపరుస్తామని చెప్పారు. పాటదారు వాహనం ధర మొత్తం వెంటనే చెల్లించాల్సి ఉంటుందన్నారు. వివరాలకు తమ స్టేషన్‌లోకానీ, సెల్: 94409 02463 నంబరులో సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ):దుర్గమ్మ సన్నిధిలో నెల్లూరుకు చెందిన శ్రీసాయి లలిత నృత్య నికేతన్‌కు చెందిన పలువురు కళాకారులు కూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై నృత్యాచారిణి కె. శిరీషలత ఆధ్వర్యంలో 20 మందికి పైగా చిన్నారులు పలు భక్తి కీర్తనలకు లయబద్ధంగా నృత్య ప్రదర్శన చేశారు. పంచహారతుల సేవ అనంతరం అమ్మవారిని దర్శించుకుని కళావేదిక వద్దకు చేరుకున్న భక్తులు నృత్య ప్రదర్శనను ఆద్యంతం ఎంతో ఆసక్తితో వీక్షించారు. కళాకారులను అభినందించారు. నృత్య ప్రదర్శన అనంతరం చిన్నారులకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదాలను అందచేశారు.

గోశాలకు దాణా, కాయగూరలు అందజేత

నందిగామరూరల్: మండలంలోని వాసవీ క్లబ్, అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాస్తమ సేవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వాసవీ ఇంటర్నేషనల్ క్లబ్ ఉపాధ్యక్షుడు పత్తి విశ్వనాథరావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు కొప్పు మురళి, సభ్యులు పబ్బతి కిషోర్, కేతేపల్లి సత్యంబాబు ఆధ్వర్యంలో మండలంలోని పల్లగిరి గట్టుపై ఉన్న గోశాలలో గోపూజ చేసి గోవులకు దాణా, కాయగూరలను అందజేశారు. గట్టుపై ఉన్న కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి క్లబ్ సభ్యుడు పులిపాటి వెంకటేశ్వరరావు, సంధ్యా దంపతుల సౌజన్యంతో 15 కుర్చీలను ఆలయ కమిటీ సభ్యులు తొర్లికొండ సీతారామయ్య, సూరె రామారావులకు అందజేశారు.



ఆలయానికి కుర్చీలను అందజేస్తున్న క్లబ్ సభ్యులు

చర్మకారులకు గొడుగు, సామగ్రితోపాటు పలువురు రైతులకు ఎరువులు అందజేశారు. అనంతరం పలు రంగాలలోని పేద కార్మికులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆయా క్లబ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నందిగామటౌన్:పట్టణంలోని శ్రీపురంలో వేంచేసియున్న వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి శ్రీచక్ర మందిరం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీచక్రమందిరం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా చవట నాగేశ్వరరావు, వనమా నరసింహారావు, కోశాధికారిగా మారం వెంకట సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక ఆలయ ఆవరణలో ఆదివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు



సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో యేచూరు రామకృష్ణ, గోపు శ్రవణ్‌కుమార్, మారం వెంకటేశ్వరరావు, గోపు కిరణ్, మారం అమరయ్య, కొత్త ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సానుకూల దృక్పథంతో సత్ఫలితాలు

తిరువూరు: విద్యార్థులు సానుకూల దృక్పథంతో మంచి ఫలితాలు సాధించవచ్చని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ తిరువూరు శాఖ నిర్వాహకులు వింధ్య అన్నారు. మండలంలోని మునుకుళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం మెడిటేషన్, డిజిటల్ వెల్‌నెస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏకాగ్రత, మానసిక ప్రశాంతత కోసం ప్రతి రోజూ పాఠశాలలో, ఇంటి వద్ద ధ్యానం చేయాలని, సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తక్కువ సమయం వినియోగించాలని సూచించారు. మునుకుళ్ల జెడ్పీ విద్యార్థులకు మెడిటేషన్‌పై ఆసక్తి పెంపొందిస్తున్నందుకు ప్రధానోపాధ్యా



హెచ్‌ఎం మురళీకృష్ణకు జ్ఞాపిక అందజేస్తున్న బ్రహ్మకుమారి వింధ్య

యుడు జక్కేపల్లి మురళీకృష్ణను అభినందించి జ్ఞాపిక బహూకరించారు.

పేద సాగుదారులకు పట్టాలు ఇవ్వాలి

జి.కొండూరు: భూ ఆక్రమణోద్యమాల ద్వారా భూమిని సాధించుకుని దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే పట్టాలను పంపిణీ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు.

చెవుటూరు గ్రామంలో పేద సాగుదారులతో కలిసి కోటేశ్వరరావు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చెవుటూరు గ్రామంలో 62 ఎకరాల భూమిలో నిరుపేదలు రెండు దశాబ్దాలుగా సాగు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టాలను పంపిణీ చేయకపోవడం దారుణమన్నారు. పట్టాల సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు.



నిరసన తెలుపుతున్న సీహెచ్ కోటేశ్వరరావు, స్థానికులు

కార్యక్రమంలో భూ పోరాట నాయకులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే నగరాభివృద్ధి సాధ్యం

భవానీపురం(విజయవాడపశ్చిమ):కమ్యూనిస్టులతోనే నగరాభివృద్ధి సాధ్యమని, నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో కమ్యూనిస్టులు పాలించిన సమయంలో జరిగిన అభివృద్ధే అందుకు నిదర్శనమని సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. గుంటి భాస్కరరావు అధ్యక్షతన ఆదివారం జరిగిన 38, 39 డివిజన్ల పార్టీ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న మూడేళ్లకు సంబంధించిన భవిష్యత్ కార్యాచరణ చేపట్టేందుకు ఈ మహాసభలో చర్చించుకోవడం జరిగిందన్నారు. గతంలో కొండ ప్రాంతవాసులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో సీపీఐ తనదైన ముద్ర వేసిందని గుర్తు చేశారు. సీపీఐ 24వ మహాసభను జూలై 7,8,9 తేదీలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. తొలుత నాలుగు స్తంభాల సెంటర్, కామకోటి



ర్యాలీలో పాల్గొన్న కోటేశ్వరరావు తదితరులు

నగర్, కుమ్మరిపాలెం సెంటర్ ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యురాలు పంచదార్ల దుర్గాంబ, ఎమ్ సాంబశివరావు, పార్టీ సీనియర్ నాయకులు సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

పాయకాపురం(విజయవాడరూరల్): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ - 202 గవర్నర్ అత్తలూరి విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం పాయకాపురం ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో స్పందన వాకర్స్ క్లబ్, స్పందన సేవా సమితి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలు, పెద్దలు, మహిళలు పలు రకాల యోగాసనాలు వేశారు. అనంతరం 35 మంది యోగా మిత్రులకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. జిల్లా స్థాయిలో ఎంపికైన పి.శ్యామల, కె.రాజ్యలక్ష్మి, జి.నాగార్జునలను సన్మానించారు. పందిరి వాసు టీషర్ట్‌లను యోగా మిత్రులకు ఉచితంగా అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఒంటరి మహిళకు రూ. 15వేలు, తండ్రిలేని పేద విద్యార్థినికి రూ. 10వేలు, మరో పేద విద్యార్థినికి రూ. 5వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో స్పందన సేవా



ఎస్ఎస్ ఫంక్షన్ హాలులో యోగాసనాలు

సమితి స్పందన వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మానేని కృష్ణప్రసాద్, సమితి ప్రధాన కార్యదర్శి ఎం.సాంబశివరావు, వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి డి.మురళి, యోగా మాస్టర్ కల్యాణం నరసింహమూర్తి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.